ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 వరంగల్
మంగళవారం 18 జూన్ 2024




ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా బక్రీద్ ప్రార్థనలు

- ఈద్గాలకు తరలివచ్చిన ముస్లింలు..
- పాల్గొన్న ప్రముఖులు



హనుమకొండ కల్చరల్, జూన్ 17: సకల మాన వాళికి త్యాగనిరతిని ప్రభోదింపజేసేలా సందేశాన్ని అందించే ఈద్ బక్రీద్ పండుగను సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఉదయం నుంచే ఈద్గాలకు చేరు కొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఖురాన్‌లోని ఈమామ్‌ను అనుసరిస్తూ కుద్బా పేరిట ప్రత్యేక నమాజ్‌లు చేశారు. హనుమకొండలోని బొక్కలగడ్డ, పెద్దమ్మగడ్డ, ఎన్‌జీవోస్ కాలనీలోని ఈద్గాలు, కాజీపేటలోని దర్గా, వరంగల్ ఫోర్ట్ రోడ్ ఈద్గా, ఎల్బీనగర్‌లోని గనీ అబ్దుల్ అజీజ్ ఈద్గా, జెమిని టాకీస్, మట్టెవాడ ఈద్గాలతో పాటు ఉమ్మడిజిల్లాలోని ఈద్గాలకు ముస్లింలు భారీగా తరలొచ్చారు. ప్రార్థనల అనంతరం కుర్బానీ పేరిట అల్లాపై విశ్వాసాన్ని వ్యక్తపరుస్తూ బలిదానాలు చేసిన మేకలను సమీప బంధువులకు, నిరు పేదలకు పంచారు. ముస్లిమేతరులు కూడా కుర్బానీని స్వీకరించి ఐకమత్య భావనను చాటుకున్నారు. వరంగల్ ఫోర్ట్ రోడ్ ఈద్గాలో జరిగిన ప్రార్థనల్లో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. కలెక్టర్ ప్రావీణ్య ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్‌లతోపాటు అనేక మంది కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు వేడుకల్లో పాల్గొన్నారు.



'గులాబీ' ఎమ్మెల్సీలపై.. కాంగ్రెస్ నజర్!

- శాసనమండలిలో బలం కోసం అధిష్ఠానం వ్యూహాలు
- ఓరుగల్లు నేతలతో హస్తంపార్టీ ముఖ్యనేతల మంతనాలు
- డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, సత్యవతిరాథోడ్, తక్కళ్లపల్లిలకు గాలం?
- ఇప్పటికే వరుస ఓటములతో నిస్పృహలో బీఆర్‌ఎస్ నాయకులు
- కాంగ్రెస్‌లో చేరికకు ఇప్పటికే కొందరి సుముఖత

ఉమ్మడి వరంగల్ ఎమ్మెల్సీలే లక్ష్యంగా ఆపరేషన్ ఆకర్ష్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

కీలకమైన బిల్లుల ఆమోదానికి శాసనమండలిలో మెజార్టీ అవసరమున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నజర్.. ఓరుగల్లు బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలపై పడింది. ప్రస్తుతం కాంగ్రెస్‌కు ఉన్న ఎమ్మెల్సీలతో మండలిలో నెగ్గుక రావటం అసాధ్యం కావడం.. గులాబీ పార్టీకి ఉన్న బలంతో కీలకమైన బిల్లులను మండలిలో అడ్డుకునే అవకాశం ఉండటంతో మండలిలో పైచెయ్యి సాధించేందుకు కాంగ్రెస్ నెంబరు గేమ్ స్టార్ట్ చేసింది. అందులో భాగంగా తొలుత ఓరుగల్లు ఎమ్మెల్సీను హస్తం గూటికి చేర్చుకునేందుకు వ్యూహ రచన చేస్తున్నట్లుగా సమాచారం. ఇప్పటికే శాసనసభ, లోక్‌సభ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వరుస ఓటమిలతో గులాబీ ఎమ్మెల్సీలు నిస్పృహలో ఉన్నట్టు గుర్తించిన కాంగ్రెస్ ఎమ్మెల్సీలను ఆకర్షించేందుకు కసరత్తు ప్రారంభించింది. కీలక నేతలను కాంగ్రెస్ రంగంలోకి దించి.. చర్చలు జరుపుతున్నట్టు జరుగుతున్న ప్రచారం రాజకీయవర్గాల్లో చర్చనీయాంశమైంది.

మండలి కోసం కాంగ్రెస్ నెంబర్ గేమ్..

శాసనసభలో కాంగ్రెస్‌కు మెజార్టీ ఉంది. ఇటీవల కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించటంతో ఆ పార్టీ బలం 65కు పెరిగింది. సీపీఐకి ఉన్న ఏకైక ఎమ్మెల్యే మద్దతు కూడా కాంగ్రెస్‌కే ఉంది. అయితే ఎటొచ్చి మండలిలోనే కాంగ్రెస్ బలహీనంగా ఉంది. మండలిలో కాంగ్రెస్‌కు కేవలం ఐదుగురే ఎమ్మెల్సీలున్నారు. దీంతో మండలిలో బలం పెంచుకునేందుకు ఆపరేషన్ ఆకర్ష్‌కు పదును పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. తొలుత ఆరుగురు ఎమ్మెల్సీలు ఉన్న ఉమ్మడి వరంగల్ నుంచి నలుగురిని హస్తం గూటికి ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. గులాబీ ఎమ్మెల్సీలతో చర్చలు జరిపే బాధ్యతను ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరికి బాధ్యతలు అప్పగించినట్టు సమాచారం. దీంతో అంతర్గతంగా రంగంలోకి దిగిన ఇరువురు నేతలు ఎమ్మెల్సీలతో చర్చలు జరుపుతున్నట్లుగా తెలిసింది. ఉమ్మడి వరంగల్ నుంచి మొత్తం ఆరుగురు ఎమ్మెల్సీలు ఉండగా, మాజీ స్పీకర్ సిరికొండ మధుసూధనాచారి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మినహ మిగతా నలుగురు ఎమ్మెల్సీలను పార్టీలో చేర్చుకోవాలనే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

పాత కాంగ్రెస్ నేతలకు గాలం..

గతంలో కాంగ్రెస్‌లో కీలకంగా పని చేసిన ప్రస్తుత బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలను టార్గెట్‌గా వ్యూహరచన చేసినట్లుగా సమాచారం. అందులో భాగంగా గతంలో కాంగ్రెస్‌లో మంత్రిగా పని చేసిన వరంగల్‌కు చెందిన బస్వరాజు సారయ్యను కాంగ్రెస్‌లోకి తీసుకొచ్చేందుకు ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి కుటుంబ సభ్యులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థిగా రఘురామిరెడ్డి పేరు ఖరారు కాగానే, సారయ్య ఖమ్మం వెళ్లి రామసహాయం కుటుంబాన్ని కలిసి వచ్చారు. మర్యాదపూర్వకంగానే కలిసినట్లుగా అప్పట్లో సారయ్య వివరణ ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో మారిన రాజకీయాలతో పాటు రామసహాయం కుటుంబంతో ఉన్న సత్సంబధాలతో మూలంగా సారయ్య కాంగ్రెస్‌లోకి వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనే చర్చ జరుగుతోంది. వరంగల్ మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి శిష్యుడిగా సారయ్య రాజకీయాల్లో రాణించారు. మళ్లీ రామసహాయం కుటుంబం కాంగ్రెస్‌లో కీలకంగా మారటంతో బస్వరాజు సారయ్య చూపు కూడా కాంగ్రెస్ వైపు మళ్లిందనే చర్చ జరుగుతోంది. 2026 నవంబరు31వ తేదీన సారయ్య ఎమ్మెల్సీ పదవికాలం పూర్తి కానుంది. అయితే మరోసారి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తామనే హామీతో సారయ్యను పార్టీలోకి చేర్చుకునే ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం. అలాగే మండలి డిప్యూటీ చైర్మన్‌గా ఉన్న బండా ప్రకాష్ చూపు సైతం కాంగ్రెస్ వైపే ఉందనే చర్చ జరుగుతోంది. సుదీర్ఘకాలం కాంగ్రెస్‌లో ఉన్న బండా ప్రకాష్ 2017లో బీఆర్‌ఎస్‌లో చేరారు. 2018లో బండా ప్రకాష్‌ను బీఆర్‌ఎస్ రాజ్యసభకు పంపించింది. ఆ తరువాత 2021లో ఈటల రాజేందర్ బీజేపీలో చేరటంతో అదే సామాజిక వర్గానికి చెందిన బండా ప్రకాష్‌ను 2021 డిసెంబరు 1న ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీగా శాసనమండలికి పంపించి, డిప్యూటి చైర్మన్ చేశారు. 2027 నవంబరు 30వ తేదీ వరకు ప్రకాష్‌కు పదవికాలం ఉంది. అయితే 1980 నుంచి 2017 వరకు మూడున్నర దశాబ్దాలకు పైగా కాంగ్రెస్‌తో బండా ప్రకాష్‌కు రాజకీయ అనుబంధం ఉంది. ఈ నేపథ్యంలో ప్రకాష్‌ను తిరిగి కాంగ్రెస్‌లోకి తీసుకవచ్చేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. బండా ప్రకాష్, బస్వరాజు సారయ్య ఇద్దరు కూడా పాత కాంగ్రెస్ నేతలే కావటంతో వీరు త్వరలోనే కాంగ్రెస్‌లో చేరుతారనే చర్చ రాజకీయవర్గాల్లో జోరుగా సాగుతోంది.

గులాబీ ఎమ్మెల్సీలపై గురి...

శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన నేతల్లో ఒకరైనా ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావులపై కాంగ్రెస్ నేతలు గురి పెట్టినట్టు సమాచారం. మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ పదవీకాలం వచ్చే ఏడాది మార్చి 30వ తేదీతో పూర్తి కానుంది. దీంతో మళ్లీ ఎమ్మెల్సీ పదవి రెన్యువల్ హామీతో సత్యవతిరాథోడ్‌ను కాంగ్రెస్‌లోకి తీసుకొచ్చేందుకు నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్న చర్చ జరుగుతోంది. గతంలో టీడీపీ, బీఆర్‌ఎస్‌లో పని చేసిన సందర్భంలో సత్యవతిరాథోడ్‌తో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియంకి సత్సంబధాలున్నాయి. ఈ నేపథ్యంలో సత్యవతితో చర్చలు జరిపే బాధ్యతను కడియం శ్రీహరిపై పెట్టినట్టు సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ రవీందర్‌రావును కూడా హస్తం గూటికి తీసుకవచ్చేందుకు చర్చలు జరుపుతున్నట్టు తెలిసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఓటమిపై రవీందర్‌రావు సంచలన వాఖ్యాలు చేశారు.

ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతిరాథోడ్ లాంటి వారికి మంత్రి పదవులు ఇవ్వటం మూలంగానే ప్రజలు బీఆర్‌ఎస్‌ను ఓడించారని వాఖ్యానించడం సంచల నంగా మారింది. దీంతో రవీందర్‌రావును కాంగ్రెస్ గూటికి తీసుకవస్తే పార్టీకి మరింతా బలం పెరుగుతుందనే చర్చ ఆ పార్టీలో జరుగుతుంది. ఇప్పటికే ఒకరిద్దరు ఎమ్మెల్సీలతో అంతర్గతంగా చర్చలు పూర్తి అయినట్లుగా సమాచారం.

పార్టీలో ప్రాధాన్యత ఇవ్వటంతో పాటు భవిష్యత్తులో మంచి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇవ్వటంతో హస్తం గూటికి చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్లుగా సమాచారం. మొత్తానికి కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్‌కు ఎంతమంది ఎమ్మెల్సీలు చిక్కుతారోననేదానిపై ఓరుగల్లు రాజకీయాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.



ఎల్కతుర్తిలో విద్యుత్ వినియోగదారుల దరఖాస్తులను స్వీకరిస్తున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

విద్యుత్ ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

- పట్టణాల్లో అత్యల్పం.. గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికం
- స్వీకరణ కేంద్రాలను సందర్శించిన సీఎండీ, డైరెక్టర్, సీజీఎం

7



మంత్రి కొండా సురేఖను కలిసిన కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, జూన్ 17: కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ సత్య శారదాదేవి సోమవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాదపూర్వకంగా కలిశారు. హను మకొండలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో కలిసి మంత్రికి పూల మొక్క అందజేశారు. అనంతరం కలెక్టర్‌కి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

కిసాన్‌పై నిర్లక్ష్యం



- రైతులకు చేరని కిసాన్ సమ్మాన్ నిధి
- ఇప్పటి వరకు 16 విడతల్లో జమ
- పెట్టుబడిసాయంగా కేంద్రం నగదుసాయం
- పెట్టుబడి సాయం అందక ఆందోళన
- తొలివిడతలో 94.319 మంది.. ఇప్పుడు 55 వేలే..
- నేడు 17వ విడత ప్రారంభించనున్న ప్రధాని మోదీ

8

WANTED TEACHERS
DSC క్లాసులు చెప్పడానికి School సెలబస్ పై అనుభవం ఉన్న ఫ్యాకల్టీలు కావలెను.
Maths, Physics, Chemistry, Bio, Socieal, Telugu, English
వెంటనే సం.ప్ర॥ 9866929175, HNK

ఇద్దరు డీసీపీల బదిలీ

- వరంగల్ సెంట్రల్‌జోన్ డీసీపీ భారీకి స్థాన చలనం
- ఆయన స్థానంలో షేక్ సలీమా..
- జనగామ వెస్ట్‌జోన్ డీసీపీగా రాజమహేంద్ర నాయక్ నియామకం



షేక్ సలీమా



రాజమహేంద్ర నాయక్

వరంగల్ క్రైం / జనగామ, జూన్ 17: రాష్ట్రంలో 28 మంది పోలీసు అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేయగా.. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇద్దరు డీసీపీలు బదిలీ అయ్యా రు. వరంగల్ సెంట్రల్ జోన్ డీసీపీ భారీ, వెస్ట్‌జోన్ డీసీపీ సీతా రాంను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయా ల్సింది గా ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వీరి స్థానంలో వరం గల్ సెంట్రల్ జోన్ డీసీపీగా షేక్ సలీమాను నియమించగా.. ప్రస్తుతం సలీమా రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డీసీపీగా విధులు నిర్వహిస్తున్నారు. కాగా సలీమా రాష్ట్రంలో మొట్ట మొదటి మహిళ ముస్లిం ఐపీఎస్ అధికారిగా గుర్తింపు పొందారు. ఇక జనగామ వెస్ట్ జోన్ డీసీపీగా రాజమహేం ద్ర నాయక్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అవగా.. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన ఆయన వరంగల్ కమిష నరేట్ పరిధిలో సీసీఎస్ ఏసీపీగా, ములుగు, మహబూ బాబాద్ డీఎస్పీగా, అదనపు ఎస్పీగా భూపాలపల్లిలో చేశారు. ఎస్పీగా పదోన్నతి పొంది ప్రస్తుతం కరీంనగర్ జిల్లా ఇంటలిజెన్స్ ఎస్పీగా పని చేస్తూ జనగామ డీసీపీగా బదిలీపై వస్తున్నారు.



ఉప్పరపెల్లి ఎల్లమ్మ చెరువు నుంచి మట్టిని తీస్తున్న ప్రొక్లెయినర్



అక్కకుంటలో మట్టి తవ్వకం

మట్టి దందా..

- ఉప్పరపెల్లిలో మట్టి టిప్పర్‌కు అడ్డంగా రైతులు
- అక్కకుంట వద్ద అంబేడ్కర్ నగర్ వాసుల ఆందోళన
- అక్రమ రవాణా వెనుక కాంగ్రెస్ నాయకుల హస్తం?
- ఎవరివాటా వారికి ముట్టచెబుతున్న నిర్వాహకులు



తన భూమిలో నుంచి లారీ వెళ్లొద్దని కూర్చున్న రైతు దూడయ్య

వర్ధన్నపేట /వర్ధన్నపేట రూరల్, జూన్ 17 : చెరువుల్లోని మట్టిని చెరబట్టి వరంగల్ నగర శివార్లకు తరలిస్తున్న నిర్వాహకుల వెనక ఎవరి 'హస్తం' ఉందనే చర్చ స్థానికంగా జోరుగా సాగుతోంది. అధికార పార్టీ నాయకుల అండదండలు లేకుండానే పట్టపగలే చెరువుల్లోని మట్టిని తరలించే ధైర్యం ఎవరికి ఉందని బాహాటంగానే విమర్శలు వస్తున్నాయి. అంబేడ్కర్ నగర్ శివారు, వర్ధన్న పేట రెవెన్యూ పరిధిలోని అక్కకుంట, మండలం ఉప్పరపెల్లి గ్రామ ఎల్లమ్మ చెరువుల నుంచి పదుల సంఖ్యలో టిప్పర్లలో నల్లరేగడి మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు ఉన్నాయంటూ నిర్వాహకులు, అనుమతులు ఇవ్వలేదని అధికారులు పేర్కొనడం చర్చనీ యాంశమైంది. పగలు, రాత్రి తేడా లేకుండా మట్టిని తరలించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉప్పరపెల్లిలో ఓ కాంగ్రెస్ నాయకుడు ఇన్ని రోజులు బీఆర్‌ఎస్ అధికారంలో ఉండి చెరువు మట్టి తరలించారని, ఇప్పుడు మేం తరలిస్తే తప్పేంటని మాట్లాడటం విస్తుగొలుపుతోంది.

ఎవరి వాటా వారికే?

మట్టి తరలింపుపై ఉప్పరపెల్లిలో పెద్ద వివాదమే చెలరేగింది. అక్కకుంట విషయానికి వస్తే నాలుగు రోజులుగా మిషన్లు, టిప్పర్లు రావడం అంబేడ్కర్ నగర్ వాసులు అడ్డుకున్నారు. దీనిపై అధికారులు సైతం రంగంలోకి దిగి రెండు గ్రూపులను సముదాయించి ఓ కొలిక్కి తెచ్చే ప్రయత్నం చేసినట్లు కనిపి స్తోంది. ఉప్పరపెల్లిలో రోజుకో రూ.లక్షకు పైగా గ్రామ పెద్దలకు ఇవ్వడం, ఇటు అంబేడ్కర్ నగర్ వాసులకు దాదాపు రూ.6లక్షల వరకు ఒప్పుకుని రూ.80 వేల వరకు బయానా ముట్టచెప్పినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఉన్నతాధికారుల నుంచి సంబంధిత శాఖ అధికారుల కన్ను ఇటు వైపు పడకుండా ఉండేందుకు ముందుగానే మామూళ్లు అప్పగించినట్లు తెలుస్తోంది. వర్ధన్న పేట మండలంలో ఉన్న రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల శాఖలతోపాటు గ్రామాల ప్రజాప్రతినిధులకు, ప్రముఖ నాయకులకు, అధికార పార్టీ నేతలకు ఎవరి వాటాలు వారికి నిర్వాహకులు ముట్టజె ప్పినట్టు తెలుస్తోంది.



మట్టిని తరలించేందుకు సిద్ధంగా ఉన్న టిప్పర్లు

ఎమ్మెల్యే అనుచరుడేనా..?

మండలంలో సాగుతున్న మట్టి దందా వెనుక అధికార పార్టీ నాయకుల అండదండలు

మిగతా 8వ పేజీలో..

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్క్వేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళవారం & శుక్రవారం మాత్రమే కలర్ స్క్వేర్ సెం.మీ. Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232

అనుమతి లేకుండా చెట్టు నరికివేత

రోడ్డుకు అడ్డుగా వేయడంతో స్థానికుల ఆందోళన



హనుమకొండ రెడ్డికాలనీ మోరల్ స్కూల్ పక్కన రోడ్డుకు అడ్డుగా వేసిన చెట్టు, రాకపోకలకు ఇబ్బంది పడుతున్న వాహనదారులు

హనుమకొండ చౌరస్తా, జూన్ 17 : పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ.. మొక్కలు నాటించి వాటిని పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటుంటే.. దానికి విరుద్ధంగా హనుమకొండ 4వ డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీకి చెందిన ఓ వ్యక్తి రోడ్డు పక్కన ఏపుగా పెరిగిన పచ్చని చెట్టును ఎలాంటి అనుమతులు లేకుండా నరికేశాడు. అంతటితో ఆగకుండా నరికిన ఆ చెట్టును రోడ్డుకు అడ్డంగా వేశాడు. ఈ సంఘటన తీవ్ర చర్చనీయాంశమైంది. హనుమకొండ 4వ డివిజన్ పరిధిలోని రెడ్డికాలనీ మోరల్ స్కూల్ పక్కన అదే ప్రాంతానికి చెందిన ఎ. సదానందం అనే వ్యక్తి తన ఇంటి ఎదుట, రోడ్డు పక్కన కొన్నేళ్లుగా ఏపుగా పెరిగిన చెట్టును ఆదివారం రాత్రి ఎలాంటి అనుమతులు లేకుండానే నరికి రోడ్డుకు అడ్డుగా వేశాడు. దీంతో ఆందోళనకు దిగిన స్థానికులు చెట్టును ఎందుకు నరికారంటూ నిలదీయగా తానెవరికీ చెప్పాల్సిన అవసరం లేదని, మునిసిపల్ సిబ్బంది వచ్చి తీసుకపోతారని దురుసుగా సమాధానమిచ్చాడని వాపోయారు. చెట్టును నరికిన ఆయనపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

కాజీపేట, జూన్ 17 : ఓ బాలికపై అత్యాచారం కేసులో నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కాజీపేట ఇన్‌స్పెక్టర్ వై. సుధాకర్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కాజీపేట మండలం భట్టుపల్లికి చెందిన రాజారపు ఉమేశ్ అనే వ్యక్తి రహ్మత్‌నగర్‌కు చెందిన ఓ బాలికను ఈ నెల 6న బైక్‌పై తీసుకెళ్లాడు. దీంతో బాలిక బంధువులు కాజీపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ నెల 15న బాలికను పట్టుకున్న పోలీసులు బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజారపు ఉమేశ్ తనను ప్రేమ పేరుతో వేధిస్తూ వెంటపడుతున్నాడని పేర్కొంది. గతేడాది తనను హైదరాబాద్‌కు తీసుకెళ్లి అత్యాచారం చేశాడని ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు సోమవారం భట్టుపల్లిలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.



















భక్తిశ్రద్ధలతో బక్రీద్


ఈద్గాల్లో ముస్లింల ప్రార్థనలు.. పాల్గొన్న ప్రముఖులు


మహబూబాబాద్ జిల్లా గార్ల ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు


ములుగు జిల్లా ఏటూరునాగారంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లిం పెద్దలు


జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మానవాళికి త్యాగ సందేశాన్ని అందించే బక్రీద్ పండుగను సోమవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ముస్లింలు ఉదయం నుంచే ఈద్గాలకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ఖురాన్‌లోని ఈమామ్‌ను అనుసరిస్తూ కుద్బా పేరిట ప్రత్యేక నమాజ్‌లు చేశారు. హనుమకొండ, వరంగల్, కాజీపేటల్లోని ప్రముఖ ఈద్గాలతో పాటు ఉమ్మడిజిల్లాలోని ఈద్గాల్లో జరిగిన ప్రార్థనలకు పలువురు ప్రముఖులు, ప్రజాప్రతనిధులు హాజరై ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనల అనంతరం కుర్బానీ పేరిట బలిదానాలు చేసిన మేకలను సమీప బంధువులకు, నిరుపేదలకు పంచగా ముస్లింమేతరులు కూడా కుర్బానీని స్వీకరించి ఐకమత్య భావనను చాటారు.


హనుమకొండలోని పెద్దమ్మగడ్డ ఈద్గాలో నమాజ్, ప్రార్థనలు చేస్తున్న ముస్లిం మత పెద్దలు


వరంగల్‌లోని ఫోర్ట్‌రోడ్ ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


జనగామ జిల్లా నర్మెటలో ఈద్గా వద్ద ముస్లింల ప్రార్థనలు

'ఫుడ్ ప్రాసెసింగ్'ల జాడేదీ?

నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటుకు గత సర్కారు నిర్ణయం

- మూడేళ్లుగా కాగితాలకే పరిమితమైన పార్కులు
- స్థలాల గుర్తింపుతోనే సరిపెట్టిన వైనం
- అందుబాటులోకి తెస్తే వేలాది మందికి ఉపాధి

జనగామ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటు కలగానే మిగిలిపోతోంది. 2021లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటగా జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలని నిర్ణయించగా ఆ తర్వాత నియోజకవర్గానికి ఒకటి చొప్పున నెలకొల్పాలని భావించింది. వాటి ద్వారా స్థానికంగా యువతకు ఉపాధి దొరుకుతుందని, పార్కులను అభివృద్ధి చేసి స్థానికంగా ఆసక్తి ఉన్న వారికి కేటాయిస్తే ఆహార శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయించే ఆస్కారం ఉంటుందని అప్పటి ప్రభుత్వం ఉద్దేశం. ఇందులో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాలను సైతం గుర్తించి కలెక్టర్ల ద్వారా ప్రతిపాదనలు తెప్పించుకుంది. కాని మూడేళ్ల పాటు ఈ విషయంలో ఎలాంటి ముందడుగు వేయలేదు. రాష్ట్రవ్యాప్తంగా కేవలం కొన్ని చోట్ల మాత్రమే తూతూమంత్రంగా పార్కులను నెలకొల్పగా చాలా చోట్ల పట్టించుకోలేదు.

స్థల పరిశీలనతోనే సరి

ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటు కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం స్థల పరిశీలనతోనే సరిపెట్టింది. నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేస్తామంటూ గొప్పగా చెప్పి అమలులో మాత్రం శ్రద్ధ కనబరచలేదు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని చోట్ల మాత్రమే తూతూమంత్రంగా పార్కులను అభివృద్ధి చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర, జనగామ జిల్లా దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ గ్రామాల్లో మెగా ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను ఏర్పాటు చేయాలని మొదటగా భావించింది. ఇందు కోసం అధికారులు వంగరలో 141 ఎకరాలు, మన్‌పహాడ్‌లో 145 ఎకరాల స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపారు. అంతేగాకుండా జనగామ జిల్లా తరిగొప్పులలో 75 ఎకరాలు, చిలుపూర్ మండలం నష్కల్‌లో 75 ఎకరాల స్థలాన్ని గుర్తించారు. అదేవిధంగా ములుగు, భూపాలపల్లి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల కోసం స్థల పరిశీలన చేశారు. కాగా.. ఇందులో కేవలం వంగరలో మాత్రమే పార్కును అభివృద్ధి చేసి మిగతా చోట్ల విస్మరించారు.

కాగితాల్లోనే పార్కులు

రాష్ట్రంలో ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటు కేవలం కాగితాలకే పరిమితమైంది. అప్పటి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా జిల్లాల్లో రెవెన్యూ అధికారులు ఆగమేఘాల మీద స్థలాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక వసతుల కల్పన సంస్థ(టీఎస్ఐఐసీ)కి బదలాయించారు. టీఎస్ఐఐసీ ద్వారా ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లాయి. ఆ తర్వాత అటు టీఎస్ఐఐసీ అధికారులు గానీ, ఇటు ప్రజాప్రతినిధులు గానీ ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల అంశాన్ని పూర్తిగా విస్మరించారు. దీంతో పార్కుల ఏర్పాటు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది.


జనగామ జిల్లా దేవరుప్పుల మండలం మన్‌పహాడ్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుకు కేటాయించిన స్థలం

వేలాది మందికి ఉపాధి..

ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా ఆయా జిల్లాల్లో స్థానికంగా యువతకు, కూలీలకు ఉపాధి దొరికే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గుర్తించిన స్థలాల్లో టీఎస్ఐఐసీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనుగుణంగా ప్లాంట్లను తయారు చేస్తుంది. వీటిని ఆసక్తి ఉన్న ఔత్సాహికులకు కేటాయిస్తుంది. దీంతో అటు యూనిట్లు నెలకొల్పిన వారితో పాటు అందులో పనిచేయడానికి అవసరమయ్యే కూలీలకు ఉపాధి దొరుకుతుంది. ఒక్కో ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులో దాదాపుగా 3 వేల మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని అప్పట్లో బీఆర్ఎస్ ప్రభుత్వం పేర్కొంది. దీన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పార్కుల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వేయిస్తంభాల ఆలయానికి పోటెత్తిన భక్తులు


రుద్రేశ్వరుని దర్శనానికి బారులుదీరిన భక్తులు

హనుమకొండ కల్చరల్, జూన్ 17: నగరంలోని ప్రసిద్ధ వేయిస్తంభాల రుద్రేశ్వరాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. శివునికి ప్రీతికరమైన రోజు కావడం, మంగళవారం నిర్జల ఏకాదశి తిథి ఉండటంతో భక్తులు ముందురోజైన సోమవారం అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని అభిషేకాలు చేశారు. సుమారు వందమంది దంపతులు సామూహిక రుద్రాభిషేకంలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో ఆలయ ఈవో వెంకటయ్య పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శీఘ్ర దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ఇటీవల కాలంలో కల్యాణ మండప పనులు పూర్తయిన నేపథ్యంలో సంపూర్ణ ఆలయాన్ని సందర్శించేందుకు భక్తుల రద్దీ ఎక్కువ కావడం గమనార్హం.

సీతక్క కాన్వాయ్‌లోకి ల్యాండ్ క్రూయిజర్

- వాహనానికి గట్టమ్మ దేవాలయం వద్ద పూజలు


వాహనానికి పూజలు చేస్తున్న మంత్రి సీతక్క

ములుగు కలెక్టరేట్, జూన్ 17: మంత్రి ధనసరి సీతక్క కాన్వాయ్‌లోకి కొత్త వాహనం చేరింది. గత ప్రభుత్వ హయాంలో కొనుగోలు చేసిన ఈ బుల్లెట్ ప్రూఫ్, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ల్యాండ్ క్రూయిజర్ వాహనాలపై వివాదం మొదలైంది. ప్రభుత్వం మారిన తర్వాత రేవంత్ రెడ్డి ప్రభుత్వం వినియోగంలోకి తెచ్చింది. ఈ క్రమంలోనే రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి సీతక్క కాన్వాయ్‌కి ఓ వాహనాన్ని కేటాయించారు. దీంతో సోమవారం ఆమె ములుగులోని గట్టమ్మతల్లి దేవాలయం వద్ద ఆ వాహనానికి ప్రత్యేక పూజలు చేశారు. తొలుత కుటుంబసభ్యులతో కలిసి గట్టమ్మ తల్లిని దర్శించుకున్న సీతక్క వాహన పూజలో పాల్గొన్నారు. ఆమెవెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, తదితరులున్నారు.

మేడిగడ్డ బ్లాక్-7లో కొనసాగుతున్న మరమ్మతు పనులు

బ్యారేజీ ఎగువ, దిగువ ప్రాంతాల్లోని ఇసుక నిల్వల తొలగింపునకు యత్నాలు


బ్యారేజీ వద్ద పేరుకుపోయిన ఇసుక (ఫైల్)

మహదేవపూర్ రూరల్, జూన్ 17 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కుంగిన మేడిగడ్డ బ్యారేజీ బ్లాక్-7లో తాత్కాలిక మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. బ్యారేజీ గేట్లు, పిల్లర్ల కిందున్న అగాధాన్ని పూడ్చేందుకు చేపట్టిన సిమెంట్, ఇసుక గ్రౌటింగ్ ప్రక్రియతో పాటు దిగువన షీట్‌పైల్స్ అమరిక, సీసీ బ్లాకుల పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి. బ్లాక్-7లో మొత్తం 11 గేట్లుండగా 10గేట్లను పూర్తిస్థాయిలో ఎత్తగా ప్రభావం ఉన్న 20వ గేటు తొలగింపు పనులు కొనసాగు తున్నాయి. ఇటీవలే గేటు కటింగ్ పనులు పూర్తి చేసిన అధికారులు దాని విడిభాగాలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

సలాం.. పోలీసన్న..

- గాయంతో ఠాణాకు వచ్చిన రైతును అక్కున చేర్చుకున్న హెడ్ పీసీ కృష్ణ
- బాధితుడికి పోలీస్‌స్టేషన్ మెడికల్ కిట్‌తో ప్రథమ చికిత్స
- ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

నర్సింహులపేట, జూన్ 17 : వ్యవసాయ బావి వద్ద గెట్టు విషయంలో ఇరువురు రైతుల మధ్య జరిగిన ఘర్షణలో ఓ రైతు తీవ్రంగా గాయపడి రక్తస్రావంతో పోలీస్‌స్టేషన్‌కు వెళ్లగా హెడ్ కానిస్టేబుల్ కృష్ణ అక్కున చేర్చుకొని మానవత్వం చాటుకున్నాడు. ఠాణాలో ఉన్న మెడికల్ కిట్‌తో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించిన ఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... నర్సింహులపేట మండలంలోని పెద్దనాగారం వస్రాంతండాకు చెందిన జాటోతు పూల్‌సింగ్ వ్యవసాయ బావి వద్ద ఈనెల 15న అదే తండాకు చెందిన లూనావత్ సూర్యతో గెట్టు విషయంతో ఘర్షణ జరిగింది. మాటామాట పెరగడంతో సూర్య తన చేతిలో ఉన్న గడ్డపారతో దాడి చేయడంతో పూల్‌సింగ్ కాలుకు బలమైన గాయం ఏర్పడింది. తీవ్ర రక్తస్రావంతో నర్సింహులపేట పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారుడిని చూసిన విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ బానోతు కృష్ణ చలించిపోయాడు. ఠాణాలో ఉన్న మెడికల్ కిట్‌తో ప్రథమ చికిత్స చేసి మానవత్వం చాటుకున్నాడు. కాలు గాయానికి కట్టుకట్టిన అనంతరం ఫిర్యాదు స్వీకరించి మెరుగైన వైద్యం కోసం జిల్లా ప్రధాన ఆస్పత్రికి పంపించారు. ఇది గమనించిన ఎస్సై సతీష్ కేసు నమోదు చేశారు. ఎస్సై, పోలీసు సిబ్బంది హెడ్ పీసీ కృష్ణను అభినందించడం విశేషం. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండడంతో మండల ప్రజలు శెభాష్. పోలీసన్న అని అభినందనలు తెలిపారు.

మా అబ్బాయి స్కూల్‌కు వెళ్లడం లేదు సార్..

సెంట్రల్ జైల్లో వేయండంటూ డయల్ 100కు ఫోన్ చేసిన తండ్రి



కృష్ణకాలనీ (భూపాలపల్లి), జూన్ 17: ' సార్ మా అబ్బాయి మా మాట వినడం లేదు.. స్కూల్‌కు వెళ్లమంటే వెళ్లడం లేదు.. సెంట్రల్ జైల్లో వేయండి అక్కడైనా చదువుకుంటాడు' అంటూ ఓ తండ్రి డయల్ 100కు ఫోన్ చేసిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సోమవారం జరిగింది. భూపాలపల్లి మునిసిపాలిటీ పరిధిలోని పుల్లూరురామయ్యపల్లికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి సోమవారం డయల్ 100కు సోమవారం ఫోన్ చేశాడు. తన 13 ఏళ్ల కుమారుడు స్కూల్‌కు వెళ్లడం లేదని, గతేడాది కొంపెల్లి స్కూలులో వేస్తే కేవలం రెండు నెలలే పోయాడని చెప్పుకొచ్చాడు. ఏలాగైనా స్కూలుకు పంపించేలా చూడాలని కోరాడు. అయితే, ఇలా ఓ వ్యక్తి డయల్ 100కు ఫోన్ చేసి తన కుమారుడు మాట వినడం లేదని చెప్పడంతో నివ్వెరబోయిన పోలీసులు.. అత్యవసరాలకు వాడుకోవాల్సిన సర్వీసును ఇలా దుర్వినియోగం చేయడం సరికాదని శ్రీనివాస్‌ను సున్నితంగా మందలించారు. కాగా, ఎవరికి శాంతిభద్రతలు, రక్షణ సమస్య వచ్చినా బాధితులకు ముందుగా గుర్తొచ్చేది డయల్ 100 కాగా.. ఫోన్ చేసిన నిమిషాల వ్యవధిలోనే పోలీసులు వాలిపోయి సమస్యను తెలుసుకొని పరిష్కార మార్గాలు చూపుతున్నారు. అలాంటి డయల్ 100కు ఇలాంటి ఫోన్‌కాల్ రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు.

అన్ని విభాగాల్లోని ఖాళీ పీహెచ్‌డీ సీట్లను భర్తీ చేయాలి

- రిజిస్ట్రార్‌తో వాగ్వాదానికి దిగిన విద్యార్థులు


రిజిస్ట్రార్ మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న పీహెచ్‌డీ ఆశావహులు

వరంగల్ ఎడ్యుకేషన్, జూన్ 17: కాకతీయ యూనివర్సిటీలోని అన్ని విభాగాల్లో ఖాళీగా ఉన్న పీహెచ్‌డీ సీట్లను భర్తీ చేయాలని పీహెచ్‌డీ ఆశావహ విద్యార్థులు డిమాండ్ చేశారు. పీహెచ్‌డీ కేటగిరి-2 సీట్ల భర్తీపై విద్యార్థులు సోమవారం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. మల్లారెడ్డితో వాగ్వాదానికి దిగారు. కేటగిరీ-1 లో మిగిలిన సీట్లను కేటగిరి-2 కు బదలాయించి భర్తీ చేయాలన్నారు. అలాగే ప్రతీ డిపార్ట్‌మెంట్‌లో ఇప్పటి వరకు ఖాళీగా ఉన్న సీట్లను వెంటనే భర్తీ చేయాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పీహెచ్‌డీ సీట్లను భర్తీ చేసిన మాజీ వీసీ తదితర అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం వారు రిజిస్ట్రార్‌కు ఖాళీగా ఉన్న పీహెచ్‌డీ సీట్లన్నీ భర్తీ చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి. పాష, ఎం. కుమార్, ఎం. భాస్కర్, ఎం. రాజు, ఎల్. రాజగోపాల్, బి. మనోహర్, ఎ. శంకర్, పి. జగదీష్, కె. తిరుపతి, బి. రాకేష్, గణేష్, శ్రీనాథ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

- కేయూ క్యాంపస్ : కేయూలో ఖాళీగా ఉన్న పీహెచ్‌డీ సీట్లన వెంటనే భర్తీ చేయాలని కేయూ స్టూడెంట్ యూనియన్ నేతలు సోమవారం కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డిని తన చాంబర్‌లో కలిసి వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా స్టూడెంట్స్ యూనియన్ నేతలు మాట్లాడుతూ.. పీహెచ్‌డీ కేటగిరి-1,2లో మిగిలిన సీట్లే కాకుండా ఇప్పటి వరకు ఖాళీ ఉన్న అన్ని సీట్లు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరణ ఆదేశాలతో తమకున్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టెడ కుమార్, మంద భాస్కర్, మోతె రాజు, రాజగోపాల్, బొట్ల మనోహర్, అంకిళ్ళ శంకర్, పంజల జగదీశ్, కందికొండ తిరుపతి, బందిగా రాకేశ్, గణేశ్, శ్రీనాథ్, అజయ్ ,ఎమ్డీ పాషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రజావాణికి దరఖాస్తుల వెల్లువ

- పట్టణాల్లో అత్యల్పం.. గ్రామీణ ప్రాంతాల్లో అత్యధికం
- స్వీకరణ కేంద్రాలను సందర్శించిన సీఎండీ, డైరెక్టర్, సీజీఎం

హనుమకొండ టౌన్, జూన్ 17 : విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతీ సోమవారం ఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ కార్యాలయాల్లో ప్రజావాణి ఏర్పాటు చేయాలన్న సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాలతో.. అధికారులు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. తొలిరోజే ప్రజల నుంచి మంచి ఆదరణ రాగా.. పట్టణాల్లో ఉండే సర్కిల్ కార్యాలయం, డివిజన్ ఆఫీస్, సబ్‌డివిజన్ ఆఫీస్‌లో దరఖాస్తులు తక్కువగా వచ్చినా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల నుంచి ఆయా ఏఈ కార్యాలయాలకు దరఖాస్తులు అధికంగానే అందాయి. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల నుంచి ఓవర్‌లోడ్, అదనపు ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, లెంతీలైన్లు కాకుండా మధ్యలో పోల్స్ ఏర్పాటు చేయడం తదితర అంశాలపై ఫిర్యాదు అందాయని విద్యుత్ అధికారులు పేర్కొన్నారు. పట్టణాల్లో చెట్ల కొమ్మలు వైర్లపైకి రావడం, బిల్లింగ్ వంటి అంశాలపై ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో డీఈ, ఈఆర్వో, ఏడీఈ, ఏఈ కార్యాలయాల్లో ఆయా అధికారులు సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు దరఖాస్తులు స్వీకరించగా, మధ్యాహ్నం ఎస్ఈలు తమ చాంబర్లలో స్వయంగా బాధితుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కాగా, భీమదేవరపల్లి సబ్‌డివిజన్‌లోని ఎల్కతుర్తి సెక్షన్‌తో పాటు భీమదేవరపల్లి, పరకాలలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కేంద్రాన్ని సీఎండీ కర్నాటీ వరుణ్‌రెడ్డి సందర్శించి బాధితుల నుంచి స్వయంగా దరఖాస్తులను స్వీకించారు. హనుమకొండ టౌన్ డీఈ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కౌంటర్‌ను ఆపరేషన్స్ ఇన్‌చార్జ్ డైరెక్టర్ మోహన్‌రావు సందర్శించారు. అదే విధంగా వరంగల్ సర్కిల్ కార్యాలయంలోని కౌంటర్‌ను ఆపరేషన్స్ సీజీఎం కె.కిషన్ సందర్శించి పర్యవేక్షించారు. హనుమకొండ సర్కిల్‌లో మొత్తం 41 దరఖాస్తులు రాగా అత్యధికంగా ఎల్కతుర్తి సెక్షన్‌లో 19 దరఖాస్తులు వచ్చినట్లు హనుమకొండ ఎస్ఈ వెంకటరమణ తెలిపారు. వరంగల్ సర్కిల్‌లో మొత్తం 26 దరఖాస్తులు వచ్చినట్లు ఎస్ఈ మధుసూదన్‌రావు తెలిపారు. డీఈలు జి. సాంబరెడ్డి, ఆనందం, ఏడీఈలు మల్లికార్జున్, అశోక్, ఏఈలు టెక్నికల్ ఏఈలు పాల్గొన్నారు.



వరంగల్ సర్కిల్ ఆఫీస్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎస్ఈ మధుసూదన్‌రావు


బాధితుడి నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న హనుమకొండ డీఈ సాంబరెడ్డి, పక్కన డైరెక్టర్ మోహన్‌రావు

'కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలి'

గీసుగొండ, జూన్ 17: కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు రిజర్వేషన్‌ల ప్రకారం ఉచిత విద్యను అందించాలని ఎమ్మార్పీ ఎస్ మండల అధ్యక్షుడు బరిగెల యాకూబ్ డిమాండ్ చేశా రు. సోమవారం గీసుగొండలో సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం చేసి సంవ త్సరాలు గడుస్తున్నా అమలు చేయటంలో ప్రభుత్వాలు విఫల మవుతున్నాయని ఆరోపించారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో 25 శాతం మంది విద్యార్థులకు ఉచిత విద్య అందించాలని ఉన్నా, ఎక్కడా అమలు కావడం లేదన్నారు. ఈనెల 19న హైదరాబా ద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విద్యాహక్కు చట్టం పై రాష్ట్ర స్థాయిలో అవగాహన సదస్సుకు నిర్వహిస్తున్నట్లు కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి కొమ్ముల భిక్షపతి, జిల్లా ఉపాధ్యక్షుడు చింత జోసెఫ్, కుమార్, కొంగర స్వామి పాల్గొన్నారు.

మట్టి దందా..

5వ పేజీ తరువాయి

ఉన్నాయని స్థానికులు, ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. దానికి ఊతమిచ్చేలా నిర్వాహకులు సైతం చెప్పే సమాధానాలు అలానే కనిపిస్తున్నాయి. మామూనూర్ తిమ్మాపూర్‌కు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడొకరు ఎమ్మెల్యే అనుచరుడినని చెపుతూ గ్రామంలో నాయకులను కలిసి మాట్లాడుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే దగ్గర ఏ పనైనా చేసి పెడతానని చెప్పడంతో స్థానికులు సైతం అడ్డురాకుండా మట్టి తరలింపునకు సహకరిస్తున్నారనే ప్రచారం సాగుతోంది.

ఆందోళన నడుమే తరలింపులు...

మట్టి తరలించే వారికి గ్రామంలోని కొంతమంది నాయకులు అండగా ఉండడంతో రైతులు, ఇతర వ్యక్తులు అడ్డుచెప్పినా నిర్వాహకులు పర్వా నై అంటూ మట్టిని లారీలో తరలిస్తున్నారు. మండలంలోని ఉప్పరపెల్లి గ్రామంలో దూడయ్య అనే రైతు తన వ్యవసాయ భూమిలో నుంచి మట్టిని తరలించే టిప్పర్లు వెళ్లడం వలన భూమి పాడై పోతుందని, లారీకి అడ్డంగా కూర్చున్నారు. అతనితోపాటు మరో వ్యక్తి సైతం తన భూమిలో నుంచి లారీలు పోవద్దని స్పష్టం చేశాడు. ఇతర రైతులు డబ్బులు తీసుకుని పంపిస్తున్నారని, మాకేందుకు ఇవ్వరంటూ భీష్మించుకుని కూర్చున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు లారీలకు అడ్డుపడొద్దని ఏమన్నా ఉంటే మాట్లాడుకుందామంటూ నచ్చచెప్పాడు. అంబేద్కర్ నగర్ వాసులు సైతం అక్కకుంట నుంచి తరలిస్తున్న మట్టి లారీలను అడ్డుకుని ఆందోళన వ్యక్తం చేశారు.

మేం ఏమైనా తక్కువా..!

ఉప్పరపెల్లి గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు వ్యక్తి ఎల్లమ్మ చెరువు వద్ద లారీలను పంపించే విషయంలో ముందుండి నడిపిస్తున్నాడనే ప్రచారం సాగుతోంది. ఇదేంటిని ప్రశ్నిస్తే గతంలో బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చెరువుమట్టి అమ్ముకుంటే తప్పులేదుగానీ, మేం చేస్తే తప్పా అంటూ ఎదురుదాడి చేసి నట్టు సమాచారం. సదరు నాయకుడు గతంలో బీజేపీ నుంచి ఇటీవల అసెంబ్లీ ఎన్నిక ల సమయంలో కాంగ్రెస్‌లో చేరినట్లు గ్రామస్థులు చెపుతున్నారు. గతంలో టేకు కర్ర, మొరం రవాణాల కేసుల్లో ఉన్నట్లుగా సమాచారం సాగుతోంది. మట్టి దందా విషయం లో గ్రామంలో సైతం పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయినట్టు గ్రామస్థులు పేర్కొం టున్నారు. ఈ వ్యవహారం పార్టీ అధిష్టానం దృష్టికి సైతం వెళ్లినట్లు తెలుస్తోంది.

మట్టి తరలింపుపై కలెక్టర్ స్పందించాలి : జన్ను నర్సయ్య



ఉప్పరపెల్లిలోని ఎల్లమ్మ చెరువు నుంచి తరలిస్తున్న రేగడిమట్టి తరలింపుపై కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రేగడిమట్టిని తరలించేందుకు సీహెచ్ శివరామకృష్ణ అనే వ్యక్తి 2000 క్యూబిక్ మీటర్ల పర్మిషన్ తీసుకుని ఇప్పటి వరకు 4000పైగా తవ్వాడని ఆరోపించారు. ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకులు దాడి చేయడం సరికాదన్నారు. కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

ఈద్గాల్లో సామూహిక ప్రార్థనలు

వేడుకల్లో పాల్గొన్న మంత్రి, ఎంపీ

ముస్లింలకు ప్రభుత్వం పెద్దపీట: సురేఖ

కరీమాబాద్, జూన్ 17:ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అటవీ, పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా వరంగల్ ఫోర్ట్‌రోడ్ ఈద్గాలో సామూహిక ప్రార్థనల్లో ఎంపీ కడియం కావ్యతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే నగరంలో ఈద్గా, ఖబరస్థాన్‌లకు నిధులు కేటాయించానని, తర్వాత వచ్చిన పాలకులు ఏ మాత్రం దృష్టి పెట్టలేదని ఆరోపించారు. ఎన్నేసార్లు అధికారంలో ఉన్న గత ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినా గత ప్రభుత్వాలు మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించాయన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 4శాతం రిజర్వేషన్ ఇచ్చారని, అదే క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి కూడా ప్రత్యేక దష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. వరంగల్ ప్రాంతంలో అధికంగా ముస్లిం మైనార్టీలు ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల అభ్యున్నతికి ప్రత్యేక కార్యచరణ చేపడుతుందని, ఈద్గా, ఖబరస్థాన్‌లతో పాటు, అందరికీ రేషన్‌కార్డులు, పెన్షన్‌లు కూడా అందించేలా చర్యలు తీసకుంటామన్నారు. ఈద్గాల అభివృద్ధికి కమిషనర్‌ను ఆదేశించినట్లు, ఆయా ఈద్గా కమిటీలను సంప్రదించి ఈద్గాలో ఎలాంటి సౌకర్యాలు అవసరమే తెలుసుకొని జనరల్ ఫండ్స్ కేటాయించి అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు.

ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ నగరంలోని ఈద్గాల్లో సమస్యలు ఉన్నట్లు తెలిసిందని, ఈద్గాల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించేందుకు ఎంపీ ఫండ్స్ కేటాయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు నల్గొండ రమేష్, నవీన్‌రాజ్, మైనార్టీ నాయకుడు ఎం.ఎ జబ్బార్, మత పెద్దలు పాల్గొన్నారు.





వరంగల్ ఫోర్ట్‌రోడ్ ఈద్గాలో ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి, ఎంపీ , గవిచర్లలోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

» వరంగల్ సిటీ: మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సురేఖ అన్నారు. ఎల్బీనగర్‌లోని గనీ అబ్దుల్ అజీజ్ ఈద్గాలలో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ.. భక్తి, త్యా గం, సహనం, దాతృత్వం అనే సుగుణాలకు బక్రీద్ పండగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అల్లాపై విశ్వాసంతో జీవిస్తే అంతా మంచే జరుగు తుందనడానికి తండ్రీ కొడుకులైన హజరత్ ఇబ్రహీం, ఇస్మాయిల్‌ల జీవిత చరిత్రే సాక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షుడు ఎండి సాధిక్, ప్రధాన కార్యదర్శి ఎండి. అబ్దుల్లా, ఎండి. సర్వర్ పాషా, షేక్‌హుస్సేన్, ఈద్‌నమజ్ మౌలానా అతికుర్ రహెమాన్ పాల్గొన్నారు.



పోతననగర్ ఈద్గాలో సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

» మట్టెవాడ: త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగ అని మంత్రి కొండా సురేఖ అన్నారు. బక్రీద్ పురస్కరించుకొని వరంగల్ జెమిని టాకీస్, మట్టెవాడ ఈద్గాలో ముస్లింల సామూహిక ప్రార్థనలో పాల్గొన్నారు. మతపెద్ద మసూద్ మహిముది మంత్రితో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే మైనారీలకు సంక్షేమ పథకాలు అమలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యాకూబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు ఎండీ వసీం, అయూబ్, నల్గొండ రమేశ్, మీసాల ప్రకాశ్, నవీన్‌రాజ్, దాసరి రాజేష్ పాల్గొన్నారు.

» సంగెం: మండలంలో బక్రీద్ వేడుకలను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. గవిచర్ల ఈద్గా వద్ద గవిచర్ల, రాంచంద్రాపురం, తీగరాజుపల్లి, లోహిత, ఆశాలపల్లి, కాపులకనపర్తి గ్రామాలకు చెందిన ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. చింతలపల్లి, సంగెం, పల్లార్‌గూడ, మొండ్రాయి, నార్లవాయి, ఎల్గూరురంగంపేట, తిమ్మాపురం, తదితర గ్రామాలకు చెందినముస్లింలు ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్‌మెంబరు మన్సూర్ అలీ, ఇస్మాయిల్, ఖాజాపాష, సాదిక్ పాష, అజారొద్దిన్, మైనోద్దిన్, యాకూబ్ పాష పాల్గొన్నారు.

» గీసుగొండ: మండలంలో బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గీసుగొండ, ధర్మారం, వంచనగిరి, కొనాయిమాకుల జాన్‌పాక దర్గాల్లో, మసీదులలో సామూహిక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జావెద్, మహ్మద్ జానీ, మసూద్, చాంద్ పాష, అజీంపాష, అఫ్రోజ్‌పాష పాల్గొన్నారు.

'అనుమతిలేని విద్యాసంస్థలపై చర్యలేవీ'

గిర్మాజిపేట, జూన్ 17 : జిల్లాలో అనుమతులు లేని విద్యాసంస్థలతో పాటు, పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్ అండర్‌బ్రిడ్జి సమీపంలోని ఓంకార్ భవన్‌లో సమాఖ్య మహానగర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. నాగార్జున మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు వైఫల్యం చెందారని ఆరోపించారు. సమావేశంలో సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు పి.సాయి, గ్రేటర్ వరంగల్ నాయకులు పి.రాజు, జి.శ్రీజిత్, ఎస్.సాయి, ఎస్.దినేష్ కె.సన్నీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జున



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సుధీర్‌బాబు

21న పెన్షనర్స్ అసోసియేషన్ సమావేశం

పోచమ్మమైదాన్, జూన్ 17: కొత్తవాడలోని ఇన్నర్‌వీల్ కమ్యూనిటీ హాల్‌లో 21న స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా తృతీయ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కర్రు సుధీర్ బాబు తెలిపారు. పోచమ్మమైదాన్‌లోని జిల్లా కార్యాలయంలో సోమవారం పెన్షనర్స్ అసోసియేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమావేశానికి మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరవనున్నట్లు వెల్లడించారు. ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన పెన్షనర్లను సన్మానించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సలహాదారుడు నర్సింహా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామమనోహర్, ఎస్ రాజయ్య పాల్గొన్నారు.



అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ కల్చరల్, జూన్ 17: నగరంలోని చారిత్రక చరిత్ర ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవస్థానాన్ని హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.ప్రావీణ్య సోమవారం సందర్శించారు. ప్రావీణ్యకు ఆలయ ఈవో శేష భారతి, ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు, వేద పండితులు ప్రదీప్‌కుమార్ శర్మ, అర్చకులు సురేష్ శర్మలు మహాదాశీర్వచనం జరిపి అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో హనుమకొండ తహసీల్దార్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

వానల కోసం కప్పతల్లి ఆట



సంగెం, జూన్ 17: వర్షం కోసం గ్రామాల్లో కప్పతల్లి ఆట ఆడుతూ, ఇంటింటికి వెళ్లి వర్షం పడాలని వేడుకుంటున్నారు. సోమవారం మండల కేంద్రంలో చిన్నపిల్లలు, యువకులు కర్రకు కప్పను నూతన వస్త్రంతో కట్టి పాటలు పడుతూ వాన దేవున్ని వేడుకుంటున్నారు. దీంతో పలువురు మహిళలు కప్పతల్లికి నీళ్లు పోస్తూ వాన దేవుడు కరుణించాలని కోరారు. కొన్ని రోజులుగా వర్షం లేక పోవడంతో వేసిన విత్తనాలు మాడిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.

నీట్ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

పీడీఎస్‌యూ కేయూ కార్యదర్శి మహేష్ డిమాండ్

హనుమకొండ, జూన్ 17 (ఆంధ్రజ్యోతి) : నీట్-2024 ప్రవేశ పరీక్షలో జరిగిన అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం కాకతీయ యూనివర్సిటీ కార్యదర్శి మర్రి మహేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నీట్ పరీక్షా ఫలితాలు, నోటిఫికేషన్ నియమనిబంధన ప్రకారం ఈనెల 14న విడుదల కావాల్సి ఉండగా పరీక్షల నిర్వహణలో లోపాలు బయటకు రాకుండా ఎన్నికల ఫలితాలు విడుదలైన రోజు అంటే 4వ తేదీన అట్టహాసంగా విడుదల చేయడం అనుమానాలకు తావిస్తోందన్నారు. నీట్ యూజీ ప్రవేశపరీక్షలో ఒక సమాధానానికి నాలుగు మార్కులు అలాగే ఒక తప్పు సమదానానికి ఒక్క మార్కు నెగెటివ్ ఉంటుంది. కానీ ఇందులో విద్యార్థులకు చిత్రవిచిత్రమైన మార్కులు వచ్చాయని అన్నారు. కొంత మంది విద్యార్థులకు 718, 719 మార్కులు ఎలా వచ్చాయని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అడుగుతుంటే యూజీసీ మాత్రం గ్రేస్ మార్కులు కలిపామని చెప్పి చేతులు దులిపేసుకునే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. గ్రేస్ మార్కులు కలపాలని నీట్ యూజీసీ నిబంధనల్లో లేకున్నా ఎలా కలిపారని ప్రశ్నించారు. ఇప్పటికే విడుదలైన పరీక్ష ఫలితాలతో ఒకే పరీక్ష కేంద్రంలో ఒకే వరుసగా ఉన్న విద్యార్థులకు ఒకే విధంగా మార్కులు రావడం ప్రవేశ పరీక్ష లోపాలను ఎత్తిచూపతోందని మండిపడ్డారు. ఒక వైపు ప్రవేశ పరీక్ష పేపర్ లీక్ అయిందని వస్తున్న వార్తలపై కేంద్ర ప్రభుత్వం అలాగే ఎన్టీఏ విచారణ చేపట్టకుండా విద్యార్థులకు అన్యాయం చేస్తోందనీ, అలాగే కొన్ని చోట్ల జరిగిన మాల్ ప్రాక్టీస్‌తో చదువుకునే విద్యార్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. రాష్ట్ర స్థాయిలో జరిగే ప్రవేశపరీక్షలో అవినీతి జరుగుతోందని, ఈ అవినీతిని అరికట్టాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా ఒకటే పరీక్ష ఉండటం వల్ల అవినీతిని అరికట్టవచ్చనే ఉద్దేశంతో 2016లో అప్పటి కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా వైద్య విద్య ప్రవేశాల కోసం తీసుకువచ్చిన నీట్ అండర్ గ్రాడ్యుయేట్ పరీక్షల్లో సైతం అవినీతి, అక్రమాలు జరగడం ప్రభుత్వాల చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. అలాగే నీట్ పరీక్షను కేవలం హిందీ, ఇంగ్లీష్‌లో నిర్వ హించడం వల్ల దక్షిణాది రాష్ట్రాల విద్యార్థులు నష్టపోతున్నారని, నీట్ యూజీ పరీక్ష ను స్థానిక భాషల్లో కూడా నిర్వహించి దక్షిణాది రాష్ట్రాల ప్రజలకు న్యాయం చేయా లని ఆయన డిమాండ్ చేశారు. నీట్ పరీక్షలో అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచార ణ జరిపాలని మహేష్ డిమాండ్ చేశారు.



కిసాన్‌పై నిర్లక్ష్యం

» **రైతులకు చేరని కిసాన్ సమ్మాన్ నిధి పథకం**

వరంగల్ వ్యవసాయం, జూన్ 17: దేశానికి వెన్నుముక రైతేనని, రాష్ట్రంలో రైతు రాజ్యం తెస్తామని ప్రభుత్వాలు చెప్పడమే తప్పా- వారి కోసం చేసిన అభివృద్ధి అంతంత మాత్రమే. ఇందుకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిదర్శనమని రైతులు పేర్కొంటున్నారు. ఈ పథకం కింద కొత్త వారికి అవకాశం ఇవ్వకపోగా.. ఉన్నవారూ తగ్గుతూ వస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని దేశంలోని రైతులందరికీ పెట్టుబడి సాయం అందించాలని ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2018 డిసెంబర్‌లో ప్రారంభించింది. ఈపథకంలో చేరేందుకు రైతులకు 2019 ఫిబ్రవరి 1వ తేదీ కటాఫ్‌గా నిర్ణయించింది. ఐదు ఎకరాల లోపు భూమి ఉండి, యాజమాన్య హక్కులున్న వారందరినీ ఈ పథకంలో చేరేందుకు కేంద్రం అవకాశం కల్పించింది. ఏటా రూ.6వేలను మూడు విడతల్లో కేంద్రం రైతుల ఖాతాల్లో వేస్తోంది.

జిల్లాలో 55వేల మందే..

ఆ పథకంలో కొత్తవారికి అవకాశం ఇవ్వకపోగా, పాత వారిని జాబితా నుంచి తొలగిస్తున్నారు. వరంగల్ జిల్లాకు వచ్చే సరికి మొదటి విడతలో కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని పొందిన రైతులు 94.319 ఉండగా 16 విడత వచ్చే సరికి 55వేల మందికి కుదించబడింది. అదేమిటంటే ఈకేవైసీ పూర్తి చేయని వారికి, బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేయని వారికి నిధులు అందడం లేదు. రేషన్ కార్డుల ఆధారంగా కుటుంబంలో ఒకరినే పరిగణలోకి తీసుకోవడం, ఆదాయం పన్ను చెల్లిస్తున్న వారిని క్రమంగా పథకంలో నుంచి తొలగిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తొలి విడతలో 94,319మంది రైతులు ఉండగా రెండో విడతలో 93,658 ఉన్నారు. అలాగే మూడో విడతలో 92,478 మంది, నాలుగో విడతలో 91,823, ఐదో విడతలో 91,553, ఆరో విడతలో 90,553, ఏడో విడతలో 90,222, ఎనమిదో విడతలో 89,449, తొమ్మిదో విడతలో 88,864, పదో విడతలో 88,079 ఉన్నారు. అలాగే 11వ విడతలో 86,538 మంది, 12విడతలో 79,497మంది, 13వ విడతలో 74,814, 14వ విడతలో 71,556, 15వ విడతలో 67,461, 16వ విడతలో 55,891మంది మాత్రమే ఉన్నారు.

అర్హులకు అందని కిసాన్ సాయం

ఈ పథకాన్ని ప్రారంభించి ఐదేళ్లు గడిచింది. ఇప్పటివరకు 16 విడతల్లో లబ్ధిదారులకు కేంద్రం నుంచి సాయం అందింది. కానీ, కొత్తవారికి మాత్రం అవకాశం కల్పించలేదు. పాత వారిలో అనర్హులున్నారని లబ్ధిదారుల సంఖ్యను సగానికి సగం తొలగించారు. దీంతో కొత్త వేలాది మంది రైతులు ఈ పథకంలో చేరడానికి అవకాశం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నుంచి కొత్త పట్టాదారుల నమోదుకు ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో లబ్ధిదారుల నమోదుకు అవకాశం లేకుండా పోయింది. పీఎం కిసాన్ పోర్టల్ అందుబాటులో లేకపోవడంతో అర్హులైన కొత్త పట్టాదారులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయం అందడం లేదు.

నేడు నిధులు విడుదల చేయనున్న ప్రధాని


కేంద్ర ప్రభుత్వం నేడు వారణాసిలో జరిగే ఒక కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 17వ విడత కింద రూ.20వేల కోట్ల కిసాన్ సమ్మాన్ నిధి నిధులను విడుదల చేయనున్నారు. ఈమేరకు శనివారం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న 9.26కోట్ల మంది రైతుల ఖాతాల్లో ఈ నిధులు జమ కానున్నాయని ఆ ప్రకటనలో తెలిపారు. దీంతో జిల్లాలోని సుమారు 55 వేల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి.



రైతులందరికీ అవకాశం కల్పించాలి

కేంద్రం ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో ఐదు ఎకరాల లోపు సాగు చేసుకుంటున్న రైతులందరినీ ఈ పథకంలో చోటు కల్పించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ పథకంలో 2019లో నమోదు చేసుకున్న రైతులే లబ్ధిదారులుగా ఉన్నారు. అప్పటి నుంచి ఐదేళ్ల దాటుతున్నా కొత్తవారికి అవకాశం కల్పించలేదు. ఇప్పటికైనా కేంద్రం వెంటనే కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అర్హులైన వారికి చోటు కల్పించాలని రైతులు కోరుతున్నారు. ఈ పథకం ద్వారా ఏటా మూడు విడతల్లో ఎకరానికి ఆరు వేల రూపాయలు అందుతున్నాయి. ఈ పథకంపై రైతులకు వ్యవసాయశాఖ అధికారులు మరింత అవగాహన కల్పించడంతోపాటు కొత్తవారికి అ పథకంలో అవకాశం కల్పిస్తే రైతులకు పెట్టుబడి సాయం అందుతుందని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఆదేశాలిస్తే అమలు చేస్తాం



ఉషాదయాల్, జిల్లా వ్యవసాయశాఖాధికారి

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019లో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కొత్త లబ్ధిదారులను ఈ పథకంలో చేర్చలేదు. కొత్త వారి ఎంపికకు సంబంధించి మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఆదేశాలిస్తే వాటిని తప్పకుండా అమలు చేసి కొత్త లబ్ధిదారులను చేర్చుకుంటాం.

ఆంధ్రజ్యోతి Classifieds

WANTED

★ సఖి సెంటర్ వరంగల్‌లో పని చేయుటకు కేస్ వర్కర్లు-2, డిగ్రీలో SOC/BSW/PSY లో పాసైన మహిళ అభ్యర్థులు, సెక్యూరిటీ గార్డ్-1, 10th Pass అయిన పురుష అభ్యర్థి కావలెను. సం.ప్ర. : 7093222005, syongo@gmail.com

AJW-188139

WANTED

★ Urgent Requirement for corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali : 12th & Best Talking Skills, Vacancies - 30. Salary + Incentives, etc., Job Locationg : HNK. Cont : +91 9032744373

AJW-7605

WANTED TEACHERS

★ Wanted Teachers to Teach Eng, Sci, SS for Primary and PS, Bio & PET from VIII to X. Come with Resume, Timings : 9:00 am to 3:00 pm. Cont : Creative HS, Kothur, HNK. 9182538110

AJW-7602

WANTED

★ Wanted Teachers to Teach I to VII Class Maths and English Subjects. Salary : 10,000 to 15,000/-. Contact / Send your Resume. Shantiniketan High School, DS Temple lane, Pinnavari Street, Warangal, Cell : 7995850051

AJW-17112

WANTED DRIVER'S

★ భవాని ఖార గొర్రెకుంటలో పని చేయడానికి DCM & బొలెరో డ్రైవర్స్ కావలెను. Call Timings : 10-00am to 6-00pm లోకల్ వారు కావలెను. సం.ప్ర. 84980 58893

AJW-188134

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను

★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000 - 14,000, 8గం॥ - 12గం॥లు కలవు. సం.ప్ర. 8688072125

AJW-188133

అడ్మిషన్స్‌కి సంప్రదించండి

★ నర్సింగ్, పి.టి., అగ్రికల్చర్, వెటర్నరీ, ఎమ్.ఎల్.టి., డి.ఎమ్.ఎల్.టి., అనస్థీషియా, ఆపరేషన్ థియేటర్, రేడియోగ్రఫీ, అప్తాల్మిక్, ఆప్టోమెట్రీ. అర్హత : SSC, Inter, Degree. Cont : 9177631014

AJW-188123

భద్రకాళి వాటర్ ప్రూఫింగ్

★ వర్షాకాలంలో స్లాబ్, సైడ్ గోడ, వాటర్ ట్యాంక్, బాత్రూమ్, ఓపెన్ టెర్రస్, బాల్కానీ, బిల్డింగ్ లీకేజి సమస్యలను కెమికల్స్ ద్వారా టెక్నికల్ వర్కర్స్‌తో 100% గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్ : 7989775119

AJH-002469

PLOTS FOR SALE

★ HNK, KU దర్వాజ నుండి రింగ్ రోడ్డుకు 3 Km. దూరంలో GWMC ముస్త్యాల శివారులో తక్కువ ధరకు వాస్ రోడ్‌పై 60 ఫీట్ల రోడ్డుకు ఆనుకొని ఉన్న 20 ఫీట్ల రోడ్డులో 240 గజ, 166 గ॥ ప్లాట్స్ @ రూ॥ 6,500/- అమ్మబడును. సంప్ర॥ 9293920935

AJW-7604

PLOT FOR SALE

★ హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, దేవన్నపేట శుభనందిని Phase-II, Layout Plot అమ్మకం. (రింగ్ రోడ్) సం.ప్ర. 9989418457, 7993085181

AJW-IAS

PLOT FOR SALE

★ వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్ సర్వీస్ రోడ్ నుండి కోమటిపల్లి రైల్వేగేట్ దాటిన తర్వాత సర్వీస్ రోడ్ ఆనుకొని కుడివైపున 30 ఫీట్ల రోడ్డు కలదు. తూర్పు ఫెసింగ్ ప్లాట్ 200 గజాలు, (Full LRS కట్టిన ప్లాటు). సెల్ : 98496 24814

AJW-14247

FLATS FOR SALE

★ హన్మకొండ గాంధీనగర్‌లో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK (1318 SFT), 3BHK (1688 SFT) ఫ్లాట్స్ అమ్మబడును. సం.ప్ర. : 9281131001

AJW-3902

PLOT FOR SALE

★ హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, ఎల్లాపూర్ గ్రామ శివారులో SPR స్కూల్ ఎదురు Plot అమ్మకానికి కలదు. సం.ప్ర. 9989418457, 7993085181

AJW-IAS

వెన్నెల కన్‌స్ట్రక్షన్స్

★ ఫ్లాట్ ఫర్ సేల్ HNK, మా వద్ద మధ్యతరగతి వారికి తగిన బడ్జెట్‌లో ఫ్లాట్లు అమ్మబడును. ధర : 6000/- నుండి. వెన్నెల కన్‌స్ట్రక్షన్స్. సెల్ : 9849061170

AJW-188232

రియల్ ఎస్టేట్ ఏజెన్స్‌కి, కస్టమర్లకి శుభావార్త

★ మా యొక్క TR రియల్ ఎస్టేట్ & ప్రాపర్టీ షోరూమ్ లేదా మా వెంచర్‌ని విజిట్ చేయండి - లక్కీ డ్రాలో 1,00,000/- నగదు బహుమతి గెలుచుకోండి. సంప్ర॥ 9666864866 - సిరి.

AJW-188130

TO-LET

★ వరంగల్ LB నగర్‌లోని మున్సిపల్ పార్క్ ఎదురుగా గల బిల్డింగ్ మొదటి అంతస్తు మరియు 2వ అంతస్తులో గల 2BHK & 3BHK బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. సం.ప్ర. 9866042155

AJW-188152

TO-LET

★ హసన్‌పర్తి అంబేద్కర్ ఎదురుగా Commercial బిల్డింగ్ సెల్లార్ కలిగినది. 2 షట్టర్లు గలది 2nd Floor, 1100 Sft గల కమర్షియల్ బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. సెల్ : 9533179097

AJW-188234

ప్రకటనల కొరకు సంప్రదించండి

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



ఆంధ్రజ్యోతి WARANGAL RURAL మంగళవారం 18 జూన్ 2024

వరంగల్ రూరల్

• నర్సంపేట • దుగ్గొండి • చెన్నారావుపేట • ఖానాపురం • నల్లబెల్లి • నెక్కొండ • పర్వతగిరి • వర్ధన్నపేట • రాయపర్తి • సంగెం • గీసుగొండ

విద్యుత్ సమస్యలపై ప్రజావాణి



వినతి పత్రం అందిస్తున్న వినియోగదారుడు

రాయపర్తి, జూన్ 17 : విద్యుత్ సమస్యల పరిష్కారాల కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం విద్యుత్ శాఖ ఏఈ పెద్ది రవళి ప్రారంభించారు. పలు సమస్యలు కలిగిన వినియోగదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ ప్రతీ సోమవారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ప్రజావాణి కార్యక్ర మం నిర్వహిస్తామని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను దరఖాస్తుల ద్వారా వివరించాలని కోరారు. వినియోగదారుల ఫిర్యాదులను పరిశీలించి, సకాలంలో పరి ష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. సోమవారం బక్రీద్ పండుగ ఉన్నప్పటికీ ప్రజావాణి నిర్వహించి వినియోగదారుల సమస్యలపై దృష్టిసారించినట్లు స్పష్టంచేశారు. ఈ కార్యక్రమం లో సబ్ ఇంజనీర్ కీర్తన, లైన్‌మెన్ వెంకన్న పాల్గొన్నారు.

రైతులకు ఆంక్షలు లేని రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నల్లబెల్లి, జూన్ 17 : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఆంక్షలులేని రుణ మాఫీని చేయాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. అలాగే ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీని చేయాలన్నారు. పీఎం కిసాన్ గైడ్‌లైన్స్ ప్రకారం నియోజకవర్గంలో 72వేల రైతులకు అర్హత ఉండగా, 27వేల మంది రైతులకు మాత్రమే ఇప్పుడు అర్హత వర్తిస్తుందన్నారు. ఇబ్బందికరమైన ఆంక్షలను పెట్టి రైతులను మోసం చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, నానబోయిన రాజారాం, గందె శ్రీనివాస్ గుప్తా, ఇంగ్లీ శివాజీ, కాత్యం శ్రీనివాస్, పాండవుల రాంబాబు, బొట్ల పవన్, ఆకుల సాంబరావు తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వర్‌రావుకు టీజీఆర్‌బీఏజీ అవార్డు

నర్సంపేట, జూన్ 17: భద్రాచలంలో గత మూడురోజులుగా రోటరీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఏపీకి చెందిన రోటరీ క్లబ్ ప్రతినిధులతో శంకరాభరణం కాన్ఫరెన్స్, అవార్డ్స్ ప్రదానం కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఇరుకు కోటేశ్వర్‌రావుకు తెలంగాణ రీజియన్ బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ (టీజీఆర్‌బీఏజీ) అవార్డ్‌కు ఎంపిక చేసి. సెకండ్ ప్రైజ్‌గా జ్ఞాపికను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట రోటరీక్లబ్ సభ్యుడిగా అసిస్టెంట్ గవర్నర్‌గా జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్, నర్సంపేట క్లబ్‌ల ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు తెలంగాణ రీజియన్ బెస్ట్ అసిస్టెంట్ గవర్నర్ అవార్డుకు ఎంపిక చేసి ద్వితీయ బహుమతిని అందజేశారని తెలిపారు. అవార్డును, షీల్డును ఏపీ, తెలంగాణ రోటరీ క్లబ్ 3150గవర్నర్ బూషిరెడ్డి శంకర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవార్డు రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా మరింత బాధ్యతలను పెంచిందని ఆయన అన్నారు.

పర్వతాల శివాలయంలో ప్రత్యేక పూజలు

పర్వతగిరి, జూన్ 17 : మండలకేంద్రంలోని పర్వతా ల శివాలయంలో సోమవారం ప్రత్యేకపూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు ఆలయంలో అభి షేకాలు, అర్చనలు, పూజలు చేశారు. అనంతరం దాతలు అంకం శ్యామ్, ఆదొండ భిక్షపతి, దొడ్డ రమేష్‌ల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ నెలలో ఒక సోమవారం ప్రత్యేక పూజలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆలయ అర్చకులు హర్షవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఆలయ కమిటీ సభ్యులు వేణుగోపాల్, చింతల శ్రీనివాస్, దయాకర్, అనుమాండ్ల దేవేందర్, రంగు జనార్ధన్‌గౌడ్, ఎర్రబెల్లి హరికుమార్, ఆకుల దేవేందర్ పాల్గొన్నారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు



నర్సంపేటలోని ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



చెన్నారావుపేటలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



దుగ్గొండిలో ఈద్గాలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నర్సంపేట, జూన్ 17 : భక్తి విశ్వాసాలు, త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండగను ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని, మండలంలోని పలు గ్రామాలకు చెందిన ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి పట్టణంలోని నెక్కొండ రోడ్‌లో గల ఈద్గా వద్దకు ఉదయం 8గంటలవరకే చేరుకొని భక్తి శ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువు మౌలానా మహబూబ్, జమామజీద్ ఇమామ్ హబీబెర్రహ్మాన్ బక్రీద్ పండగ విశిష్టతను వివరించారు. బక్రీద్ పండగ త్యాగానికి చిహ్నమని, ఈ పండుగకు ధనిక,పేద అనే తారతమ్యం ఉండదని అందరూ కలిసిమెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు మహ్మద్‌నబీ, గౌర అధ్యక్షుడు మహ్మద్‌ముర్షద్, సలహాదారులు విజ్‌డమ్ స్కూల్ డైరెక్టర్ జావేద్, ఖలీల్, కోశాధికారి సలావుద్దీన్ అయూబ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి హబీబ్, కార్యదర్శి అజీజ్, ఇంతియాజ్, అజ్మత్‌పాషా, మాజీ అధ్యక్షుడు షరీఫ్, షేక్ జాఫర్, మీర్జామసూద్‌అలీబేగ్, హుస్సేన్, అఖిల్, జలీల్,మీర్‌సాహెబ్‌అలీ, యాకూబ్‌పాషా, ఖదీర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం పేదలకు దానధర్మాలు చేశారు. ఒకరి నొకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ముస్లింలను కలిసి ఆలింగనం చేసుకొని బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

● వర్ధన్నపేట: పట్టణంలోని ఈద్గా వద్ద సోమవారం ఉదయం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని నమాజుచేసి ముస్లింలు అలాయ్‌బలాయ్ తీసుకున్నారు. మతపెద్దలు ఖురాన్‌నుపఠించి నీతివాక్యాలు బోధించారు.

● ఖానాపురం : బక్రీద్ వేడుకలను మండల వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఖానాపురం, బుధరావుపేట, అశోక్‌నగర్‌తో పాటు పలు గ్రామాల్లో మజీద్‌లు, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు కలుసుకొని ఆలింగనంచేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

● చెన్నారావుపేట : మండలంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు జరిగాయి. మండల కేంద్రంలో ముస్లింలు సోమవారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని దర్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.



మనుబోతులగడ్డలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

అనంతరం అల్లాను తలుసుకొని సత్యనిష్టతో పండుగను ఘనంగా జురుపుకున్నారు. కార్యక్రమంలో మహమ్మద్ అయూం, మహమ్మద్ గఫార్, ఎండీ రఫీ, భాష, వహీద్, జావిద్, సలీం, గోరేమియా పాల్గొన్నారు.

● దుగ్గొండి: మండలంలో ముస్లింలు బక్రీద్ పండుగ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. దుగ్గొండి, పొనకల్, మందపల్లి, లక్ష్మీపురం, రెబల్లే గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఎండీ హుస్సేన్, రాజాసాహెబ్, యాకూబ్, పాష తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

చెన్నారావుపేట, జూన్ 17 : తాటిచెట్టుపై నుంచి కింద పడి గీత కార్మికునికి తీవ్ర గాయాలపాలైన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో సోమవారం వెలుగు చూసింది. గ్రామస్థుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన మెర్గు సంపత్ అనే గీత కార్మికుడు రోజు వారి మాదిరిగా తాటి చెట్టు ఎక్కి కల్లు తీసేందుకు తాటి వనంకు వెళ్లాడు. తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో మోకు జారి కిందపడడంతో కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టు పక్కల వారు గమనించి వెంటనే నర్సంపేట ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. కాగా, బాధితుడిని గౌడ సంఘం అధ్యక్షుడు గంధం భాస్కర్, ప్రధాన కార్యదర్శి అంబాల క్రాంతిగౌడ్, మేర్గు బాబుగౌడ్, వెంకన్న తదితరులు పరామర్శించారు. సంపత్‌ను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

నీట్ పరీక్షపై విచారణ చేపట్టాలి

చెన్నారావుపేట, జూన్ 17: నీట్ పరీక్ష పేపర్ అవకతవకాలపై ప్రభుత్వం విచారణ చేపట్టాలని ఏఐఎఫ్‌డీఎస్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి డాక్టర్లు కావాలనుకుంటే పేపర్ల లీకేజీలతో అర్హత కలిగిన విద్యార్థులకు తీవ్రనష్టం జరుగుతోందన్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలు ఆడియాశలుగా మిగిలిపోతున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టి అర్హులైన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. అంతేకాక, పేపరు లీకేజీలకు కారకులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు.

ఇచ్చింది గోరంత.. తరలింపు కొండంత..

అక్కకుంట మట్టి తరలింపులో ఇష్టారాజ్యం



డబ్బులు చెల్లించాకే మట్టిని తీసుకువెళ్లాలని లారీలను అడ్డుకున్న రైతులు

వర్ధన్నపేట, జూన్ 17 : నల్లమట్టి తరలింపు విషయంలో సంబంధిత కాంట్రాక్టర్, గ్రామస్థులు ఆదివారం రాత్రి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒప్పందం అనంతరం అదేరాత్రి కాంట్రాక్టర్ వందకుపైగా లారీలతో నల్లమట్టిని ఇటుక బట్టీలకు తరలించారు. ఒకే రాత్రి ఇన్ని ట్రిప్పులు తీసుకువెళ్లారు. రూ.6లక్షలు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకుని రూ.30వేలు మాత్రమే ఇచ్చి తమ పనులు చక్కబెట్టుకున్నారు. దీంతో ఆగ్రహం వ్యక్తంచేస్తూ అంబేడ్కర్‌నగర వాసులు ఒప్పందం మేరకు మొత్తం డబ్బును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నల్లమట్టిని తరలిస్తున్న లారీలను అడ్డుకున్నారు. సంబంధిత కాంట్రాక్టర్ తక్షణమే వారికి నచ్చచెప్పి మరో రూ.40వేలు ముట్టచెప్పి రెండు రోజుల్లో మిగతా మొత్తాన్ని అందిస్తానని మాట ఇవ్వడంతో ఆందోళన సద్దుమణిగింది.

నీటిపారుదల శాఖ అధికారుల జాడేది?

అక్కకుంటలోని నల్లమట్టిని తరలించేందుకు ఎవరికీ అనుమతులుఇవ్వలేదని సెలవు కావడంతో అధికారులురారని అక్రమంగా తరలిస్తున్నారేమోనని ఈ విషయంపై తమశాఖ సిబ్బందిని నల్లమట్టిని తరలించకుండా అడ్డుకుంటామని అవసరమైతే వారిపై కేసులు నమోదు చేస్తామని ఆదివారం నీటిపారుదల శాఖ డీఈ రాజు ఫోన్‌లో వివరించారు. అధికారుల జాడలేకపోవడంతో నల్లమట్టిని పగలే యథేచ్ఛగా తరలిస్తున్నా సోమవారం సైతం అధికారుల జాడ కనిపించక పోవడంతో మట్టితరలింపు యథావిధిగా కొనసాగింది. గతంలో నల్లమట్టి తరలింపు రాత్రివేళల్లో జరిగేది.. ప్రస్తుతం మాత్రం 24గంటలూ భారీ వాహనాలతో తరలించడంతో వర్ధన్నపేట పట్టణంలో సైతం గ్రామస్థులకు ఇబ్బందిగా మారింది.

నోరు మెదపని అధికార, ప్రతిపక్షాలు ...

నల్లమట్టి తరలింపు విషయంలో అధికార, ప్రతిపక్ష పార్టీలు నీటిపాదల శాఖ అధికారులతో నల్లమట్టి కాంట్రాక్టర్‌తో కుమ్మక్కై లక్షలాది రూపాయలు దండుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు సైతం భయపడుతూ నోరుమెదపడానికి జంకుతున్నారు.

మరో గ్రంథాలయ ఉద్యమ యాత్ర విజయవంతం

నర్సంపేట టౌన్, జూన్ 17 : నర్సంపేట పట్టణంలోని లీడ్ లైబ్రరీ ఆధ్వర్యంలో ఇటీవల నర్సంపేట నుంచి చేపట్టిన మరో గ్రంథాలయ ఉద్యమ యాత్ర విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గ్రంథాలయ ఉద్యమకర్త, సాహితీవేత్త కాసుల రవికుమార్ మాట్లాడుతూ ప్రతీ ఇంట్లో ఒక గ్రంథాలయం, ప్రతీ గ్రామంలో ఒక గ్రంథాలయం, ప్రతీ పాఠశాలలో ఒక గ్రంథాలయం ఉండేలా కృషి చేయాలన్నారు. తాను,మంచికంటి నిర్వహించిన యాత్రలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఐదేళ్లల్లో తమ సమయాన్ని గ్రంథాలయ ఉద్యమానికి కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తలు జీజుల సాగర్, రఘుపతి మాట్లాడ గా, నర్సింహ, శ్రీనివాస్, పిట్టల సురేందర్ పాల్గొన్నారు.

ఎద్దును వధించిన ఐదుగురిపై కేసు

ఖానాపురం, జూన్ 17: మండలంలోని బుధరావుపేటలో ఎలాంటి అనుమతులు లేకుండా 3ఏళ్ల వయస్సు గల ఎద్దును వధించిన (మాసంకోసం కోసిన) ఐదుగురిపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై రఘుపతి తెలిపారు. సోమ వారం గ్రామంలో జాన్‌హుస్సేన్ ఇంటి వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా ఎద్దును వధిస్తున్నారనే సమా చారం మేరకు పంచాయతీ కార్యదర్శి రజిత, కారోబార్ సురేష్ ఫిర్యాదు చేయగా జాన్ హుస్సేన్‌తో పాటు మరో నలుగురిపై కేసు నమోదుచేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు.

మట్టి దందా..

(5వ పేజీ తరువాయి)

ఉన్నాయని స్థానికులు, ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. దానికి ఊతమిచ్చేలా నిర్వాహకులు సైతం చెప్పే సమాధానాలు అలానే కనిపిస్తున్నాయి. మామూనూర్ తిమ్మాపూర్‌కు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడొకరు ఎమ్మెల్యే అనుచరుడినని చెపుతూ గ్రామంలో నాయకులను కలిసి మాట్లాడుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ఎమ్మెల్యే దగ్గర ఏ పనైనా చేసి పెడతానని చెప్పడంతో స్థానికులు సైతం అడ్డరాకుండా మట్టి తరలింపునకు సహకరిస్తున్నారనే ప్రచారం సాగుతోంది.

ఆందోళన మధ్యే తరలింపులు

మట్టి తరలించే వారికి గ్రామంలోని కొంతమంది నాయకులు అండగా ఉండడంతో రైతులు, ఇతర వ్యక్తులు అడ్డుచెప్పినా నిర్వాహకులు పర్వా నై అంటూ మట్టిని లారీలో తరలిస్తున్నారు. మండలంలోని ఉప్పరపెల్లి గ్రామంలో దూడయ్య అనే రైతు తన వ్యవసాయ భూమిలో నుంచి మట్టిని తరలించే టిప్పర్లు వెళ్లడం వలన భూమి పాడైపోతుందని, లారీకి అడ్డంగా కూర్చున్నారు. అతనితోపాటు మరో వ్యక్తి సైతం తన భూమిలో నుంచి లారీలు పోవద్దని స్పష్టం చేశాడు.

ఇతర రైతులు డబ్బులు తీసుకుని పంపిస్తున్నారని, మాకేందుకు ఇవ్వరంటూ భీష్మించుకుని కూర్చున్నాడు. విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు లారీలకు అడ్డుపడొద్దని ఏమన్నా ఉంటే మాట్లాడుకుందామంటూ నచ్చచెప్పాడు. అంబేడ్కర్ నగర్ వాసులు సైతం అక్కకుంట నుంచి తరలిస్తున్న మట్టి లారీలను అడ్డుకుని ఆందోళన వ్యక్తం చేశారు.

మేమేమైనా తక్కువా?

ఉప్పరపెల్లి గ్రామానికి చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు వ్యక్తి ఎల్లమ్మ చెరువు వద్ద లారీలను పంపించే విషయంలో ముందుండి నడిపిస్తున్నాడనే ప్రచారం సాగుతోంది. ఇదేంటిని ప్రశ్నిస్తే గతంలో బీఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు చెరువుమట్టి అమ్ముకుంటే తప్పులేదుగానీ, మేం చేస్తే తప్పా అంటూ ఎదురుదాడి చేసినట్లు సమాచారం. సదరు నాయకుడు గతంలో బీజేపీ నుంచి ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో చేరినట్లు గ్రామస్థులు చెపుతున్నారు. గతంలో టేకు కర్ర, మొరం రవాణాల కేసుల్లో ఉన్నట్లుగా సమాచారం సాగుతోంది. మట్టి దందా విషయంలో గ్రామంలో సైతం పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయినట్లు గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఈ వ్యవహారం పార్టీ అధిష్ఠానం దృష్టికి సైతం వెళ్లినట్లు ప్రచారం సాగుతోంది.

మట్టి తరలింపుపై కలెక్టర్ స్పందించాలి

జన్ను నర్సయ్య



ఉప్పరపెల్లిలోని ఎల్లమ్మ చెరువు నుంచి తరలిస్తున్న రేగడిమట్టి తరలింపుపై కలెక్టర్ స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రేగడిమట్టిని తరలించేందుకు సీహెచ్ శివరామకృష్ణ అనే వ్యక్తి 2000 క్యూబిక్ మీటర్ల పర్మిషన్ తీసుకుని ఇప్పటి వరకు 4000పైగా తవ్వాడని ఆరోపించారు. ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకులు దాడి చేయడం సరికాదన్నారు. కలెక్టర్ దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

కిసాన్‌పై నిర్లక్ష్యం

» రైతులకు చేరని కిసాన్ సమ్మాన్ నిధి పథకం

వరంగల్ వ్యవసాయం, జూన్ 17 : దేశానికి వెన్నుముక రైతేనని, రాష్ట్రంలో రైతు రాజ్యం తెస్తామని ప్రభుత్వాలు చెప్పడమే తప్పా.. వారి కోసం చేసిన అభివృద్ధి అంతంత మాత్రమే. ఇందుకు ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం నిదర్శనమని రైతులు పేర్కొంటున్నారు. ఈ పథకం కింద కొత్త వారికి అవకాశం ఇవ్వకపోగా.. ఉన్నవారూ తగ్గుతూ వస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని దేశంలోని రైతులందరికీ పెట్టుబడి సాయం అందించాలని ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని 2018 డిసెంబర్‌లో ప్రారంభించింది. ఈపథకంలో చేరేందుకు రైతులకు 2019 ఫిబ్రవరి 1వ తేదీ కటాఫ్‌గా నిర్ణయించింది. ఐదు ఎకరాల లోపు భూమి ఉండి, యాజమాన్య హక్కులున్న వారందరినీ ఈ పథకంలో చేరేందుకు కేంద్రం అవకాశం కల్పించింది. ఏటా రూ.6వేలను మూడు విడతల్లో కేంద్రం రైతుల ఖాతాల్లో వేస్తోంది.

జిల్లాలో 55వేల మందే..

ఆ పథకంలో కొత్తవారికి అవకాశం ఇవ్వకపోగా, పాత వారిని జాబితా నుంచి తొలగిస్తున్నారు. వరంగల్ జిల్లాకు వచ్చే సరికి మొదటి విడతలో కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని పొందిన రైతులు 94.319 ఉండగా 16 విడత వచ్చే సరికి 55వేల మందికి కుదించబడింది. అదేమిటంటే ఈకేవైసీ పూర్తి చేయని వారికి, బ్యాంకు ఖాతాలకు ఆధార్ అనుసంధానం చేయని వారికి నిధులు అందడం లేదు. రేషన్ కార్డుల ఆధారంగా కుటుంబంలో ఒకరినే పరిగణలోకి తీసుకోవడం, ఆదాయం పన్ను చెల్లిస్తున్న వారిని క్రమంగా పథకంలో నుంచి తొలగిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. తొలి విడతలో 94,319మంది రైతులు ఉండగా రెండో విడతలో 93,658 ఉన్నారు. అలాగే మూడో విడతలో 92,478 మంది, నాలుగో విడతలో 91,823, ఐదో విడతలో 91,553, ఆరో విడతలో 90,553, ఏడో విడతలో 90,222, ఎనమిదో విడతలో 89,449, తొమ్మిదో విడతలో 88,864, పదో విడతలో 88,079 ఉన్నారు. అలాగే 11వ విడతలో 86,538 మంది, 12విడతలో 79,497మంది, 13వ విడతలో 74,814, 14వ విడతలో 71,556, 15వ విడతలో 67,461, 16వ విడతలో 55,891మంది మాత్రమే ఉన్నారు.

అర్హులకు అందని కిసాన్ సాయం

ఈ పథకాన్ని ప్రారంభించి ఐదేళ్ల గడిచింది. ఇప్పటివరకు 16 విడతల్లో లబ్ధిదారులకు కేంద్రం నుంచి సాయం అందింది. కానీ, కొత్తవారికి మాత్రం అవకాశం కల్పించలేదు. పాత వారిలో అనర్హులున్నారని లబ్ధిదారుల సంఖ్యను సగానికి సగం తొలగించారు. దీంతో కొత్త వేలాది మంది రైతులు ఈ పథకంలో చేరడానికి అవకాశం లేకుండా పోయింది. కేంద్ర ప్రభుత్వం నుంచి కొత్త పట్టాదారుల నమోదుకు ఎలాంటి ఆదేశాలు రాకపోవడంతో లబ్ధిదారుల నమోదుకు అవకాశం లేకుండా పోయింది. పీఎం కిసాన్ పోర్టల్ అందుబాటులో లేకపోవడంతో అర్హులైన కొత్త పట్టాదారులకు కేంద్రం నుంచి అందాల్సిన సాయం అందడం లేదు.

నేడు నిధులు విడుదల చేయనున్న ప్రధాని

కేంద్ర ప్రభుత్వం నేడు వారణాసిలో జరిగే ఒక కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ 17వ విడత కింద రూ.20వేల కోట్ల కిసాన్ సమ్మాన్ నిధి నిధులను విడుదల చేయనున్నారు. ఈమేరకు శనివారం కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా ఉన్న 9.26కోట్ల మంది రైతుల ఖాతాల్లో ఈ నిధులు జమ కానున్నాయని ఆ ప్రకటనలో తెలిపారు. దీంతో జిల్లాలోని సుమారు 55 వేల మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి.



రైతులందరికీ అవకాశం కల్పించాలి

కేంద్రం ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో ఐదు ఎకరాల లోపు సాగు చేసుకుంటున్న రైతులందరినీ ఈ పథకంలో చోటు కల్పించాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ పథకంలో 2019లో నమోదు చేసుకున్న రైతులే లబ్ధిదారులుగా ఉన్నారు. అప్పటి నుంచి ఐదేళ్లు దాటుతున్నా కొత్తవారికి అవకాశం కల్పించలేదు. ఇప్పటికైనా కేంద్రం వెంటనే కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అర్హులైన వారికి చోటు కల్పించాలని రైతులు కోరుతున్నారు. ఈ పథకం ద్వారా ఏటా మూడు విడతల్లో ఎకరానికి అరు వేల రూపాయలు అందుతున్నాయి. ఈ పథకంపై రైతులకు వ్యవసాయశాఖ అధికారులు మరింత అవగాహన కల్పించడంతోపాటు కొత్తవారికి అ పథకంలో అవకాశం కల్పిస్తే రైతులకు పెట్టుబడి సాయం అందుతుందని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఆదేశాలిస్తే అమలు చేస్తాం

ఉషాదయాల్, జిల్లా వ్యవసాయశాఖాధికారి



ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 2019లో ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు కొత్త లబ్ధిదారులను ఈ పథకంలో చేర్చలేదు. కొత్త వారి ఎంపికకు సంబంధించి మాకు ఎలాంటి ఆదేశాలు రాలేదు. ఆదేశాలిస్తే వాటిని తప్పకుండా అమలు చేసి కొత్త లబ్ధిదారులను చేర్చుకుంటాం.



WANTED
★ సఖి సెంటర్ వరంగల్‌లో పని చేయుటకు కేస్ వర్కర్లు-2, డిగ్రీలో SOC/BSW/PSY లో పాసైన మహిళ అభ్యర్థులు, సెక్యూరిటీ గార్డ్-1, 10th Pass అయిన పురుష అభ్యర్థి కావలెను. సం.ప్ర. : 7093222005, syongo@gmail.com
AJW-188139

WANTED
★ Urgent Requirement for corporate DSA Office Fresher & Exp. Female Tele-Callers, Quali : 12th & Best Talking Skills, Vacancies - 30. Salary + Incentives, etc., Job Locationg : HNK. Cont : +91 9032744373
AJW-7605

WANTED TEACHERS
★ Wanted Teachers to Teach Eng, Sci, SS for Primary and PS, Bio & PET from VIII to X. Come with Resume, Timings : 9:00 am to 3:00 pm. Cont : Creative HS, Kothur, HNK. 9182538110
AJW-7602

WANTED
★ Wanted Teachers to Teach I to VII Class Maths and English Subjects. Salary : 10,000 to 15,000/-. Contact / Send your Resume. Shantiniketan High School, DS Temple lane, Pinnavari Street, Warangal, Cell : 7995850051
AJW-17112

WANTED DRIVER'S
★ భవాని ఖార గొర్రెకుంటలో పని చేయడానికి DCM & బొలెరో డ్రైవర్స్ కావలెను. Call Timings : 10-00am to 6-00pm లోకల్ వారు కావలెను. సం.ప్ర. 84980 58893
AJW-188134

సెక్యూరిటీ గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటీగార్డ్స్ మరియు సూపర్‌వైజర్స్ అర్జెంటుగా కావలెను. జీతం : 12,000 - 14,000, 8గం॥ - 12గం॥లు కలవు. సం.ప్ర. 8688072125
AJW-188133

అడ్మిషన్స్‌కి సంప్రదించండి
★ నర్సింగ్, పి.టి., అగ్రికల్చర్, వెటర్నరీ, ఎమ్.ఎల్.టి., డి.ఎమ్.ఎల్.టి., అనస్థీషియా, ఆపరేషన్ థియేటర్, రెడియోగ్రఫీ, ఆప్తాల్మిక్, ఆప్టోమెట్రీ. అర్హత : SSC, Inter, Degree. Cont : 9177631014
AJW-188123

భద్రకాళి వాటర్ ప్రూఫింగ్
★ వర్షాకాలంలో స్లాబ్, సైడ్ గోడ, వాటర్ ట్యాంక్, బాత్రూమ్, ఓపెన్ టెర్రస్, బాల్కానీ, బిల్డింగ్ లీకేజి సమస్యలను కెమికల్స్ ద్వారా టెక్నికల్ వర్కర్స్‌తో 100% గ్యారంటీతో అరికట్టబడును. ఫోన్ : 7989775119
AJH-002469

PLOTS FOR SALE
★ HNK, KU దర్వాజ నుండి రింగ్ రోడ్డుకు 3 Km. దూరంలో GWMC మున్సిపల్ శివారులో తక్కువ ధరకు నాట్ రీసెప్షన్ 60 ఫీట్ల రోడ్డుకు ఆనుకొని ఉన్న 20 ఫీట్ల రోడ్డులో 240 గు, 166 గు ప్లాట్స్ @ రూ॥ 6,500/- అమ్మబడును. సంప్ర॥ 9293920935
AJW-7604

PLOT FOR SALE
★ హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, దేవన్నపేట శుభనందిని Phase-II, Layout Plot అమ్మకం. (రింగ్ రోడ్) సం.ప్ర. 9989418457, 7993085181
AJW-IAS

PLOT FOR SALE
★ వడ్డేపల్లి ఫిల్టర్‌బెడ్ సర్వీస్ రోడ్ నుండి కోమటిపల్లి రైల్వేగేట్ దాటిన తర్వాత సర్వీస్ రోడ్ ఆనుకొని కుడివైపున 30 ఫీట్ల రోడ్డు కలదు. తూర్పు ఫేసింగ్ ప్లాట్ 200 గజాలు, (Full LRS కట్టిన ప్లాటు). సెల్ : 98496 24814
AJW-14247

FLATS FOR SALE
★ హన్మకొండ గాంధీనగర్‌లో కొత్తగా నిర్మించిన అపార్ట్‌మెంట్‌లో 2BHK (1318 SFT), 3BHK (1688 SFT) ఫ్లాట్స్ అమ్మబడును. సం.ప్ర. : 9281131001
AJW-3902

PLOT FOR SALE
★ హన్మకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, ఎల్లాపూర్ గ్రామ శివారులో SPR స్కూల్ ఎదురు Plot అమ్మకానికి కలదు. సం.ప్ర. 9989418457, 7993085181
AJW-IAS

వెన్నెల కన్‌స్ట్రక్షన్స్
★ ఫ్లాట్ ఫర్ సేల్ HNK, మా వద్ద మధ్యతరగతి వారికి తగిన బడ్జెట్‌లో ఫ్లాట్లు అమ్మబడును. ధర : 6000/- నుండి. వెన్నెల కన్‌స్ట్రక్షన్స్. సెల్ : 9849061170
AJW-188232

రియల్ ఎస్టేట్ ఏజెన్సీకి, కస్టమర్లకి శుభవార్త
★ మా యొక్క TR రియల్ ఎస్టేట్ & ప్రాపర్టీ షోరూమ్ లేదా మా వెంచర్‌ని విజిట్ చేయండి - లక్కీ డ్రాలో 1,00,000/- నగదు బహుమతి గెలుచుకోండి. సంప్ర॥ 9666864866 - సిది.
AJW-188130

TO-LET
★ వరంగల్ LB నగర్‌లోని మున్సిపల్ పార్క్ ఎదురుగా గల బిల్డింగ్ మొదటి అంతస్తు మరియు 2వ అంతస్తులో గల 2BHK & 3BHK బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. లిఫ్ట్ సౌకర్యం కలదు. సం.ప్ర. 9866042155
AJW-188152

TO-LET
★ హసన్‌పర్తి అంబేద్కర్ ఎదురుగా Commercial బిల్డింగ్ సెల్లార్ కలిగినది. 2 షట్టర్లు గలది 2nd Floor, 1100 Sft గల కమర్షియల్ బిల్డింగ్ కిరాయికి ఇవ్వబడును. సెల్ : 9533179097
AJW-188234

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి